



నేడు కేంద్ర బడ్జెట్‌పై సదస్సు

హాజరు కానున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు



వి. శ్రీనివాసరావు

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్ర బడ్జెట్‌పై ఆదివారం ఉదయం 10 గంటలకు డాక్టర్ జెట్టి శేషారెడ్డి ట్రస్టులో సదస్సు జరుగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సదస్సుకు ముఖ్య వక్తగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ఇతర వామపక్ష పార్టీ నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ సదస్సులో ప్రజలు, ప్రజా తంత్రవాదులు, పార్టీ శ్రేణులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

ఇక చెత్త రహిత 'కందుకూరు'..!

- ◆రోజు 25 టన్నులు రీసైక్లింగ్ చేస్తాం
- ◆ప్రకాశంలో కలిపే విషయం చూస్తాం
- ◆నాలుగు గ్రామాల భూ సమస్య పరిష్కారం
- ◆జనాభా పెంచేందుకు దృష్టి పెట్టండి
- ◆కందుకూరు సభలో సిఎం చంద్రబాబునాయుడు



ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతున్న కలెక్టర్ ఓ ఆనంద్



సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

"ఇక నుంచి చెత్త రహిత కందుకూరును చూస్తారు... ప్రతి రోజూ 25 టన్నులు తడి,పొడి చెత్తను రీసైక్లింగ్ చేస్తారు. కందుకూరు స్వచ్ఛగా ఉంటుంది" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. శనివారం కందుకూరు ఎఎంసి యార్డ్‌లో నిర్వహించిన 'స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత మధ్యాహ్నం 12.30 గంటలకు టిఆర్ఆర్ కళాశాలకు హెలికాప్టర్‌లో చేరుకున్న ఆయనకు కలెక్టర్ ఒ. ఆనంద్‌తోపాటు, స్థానిక ఎంఎల్‌ఎ ఇంటూరు నాగేశ్వరావు తదితరులు స్వాగతం పలికారు. అక్కడ నుంచి కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని దూబగుంట గ్రామానికి వెళ్లిన ఆయన గ్రామంలో కలియ తిరిగారు. అందరినీ ఆప్యాయంగా పలకరించారు. యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రూ.45 లక్షలతో రోజుకు 25 టన్నుల ఘన, వ్యర్థాలను వేరు చేసి రీసైకిల్ యంత్రాన్ని ప్రారంభించారు. గ్రామంలో భీమని హరికృష్ణ ఇంటికి వెళ్లిన ఆయన ఇంకుడుగుంతను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. గొర్రెపాటి సుశీల ఇంటి వద్ద ఆగి తడి చెత్త, పొడి చెత్త వేరుగా సేకరిస్తున్నారా అన్ని ప్రశ్నించారు. బెల్లంకొండ వెంకటేశ్వర్లును పరామర్శించిన ముఖ్యమంత్రి. పెన్షన్ సకాలంలో అందుతుందా అని అడిగి తెలుసుకున్నారు. సేంద్రియ పద్ధతిలో సాగుచేసిన అరటిపండ్ల గెలను బెల్లంకొండ అనసూయమ్మ చంద్రబా బుకు బహూకరించింది. గ్రామంలో నీటి కుంట వద్ద ప్లాంటేషన్ ను పరిశీలించి గ్రామ మహిళలతో మాట్లాడారు. అనంతరం బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ కందుకూరు మున్సిపాలిటీలో ఇప్పటి వరకు చెత్త సమస్యతో ఇబ్బందులుపడ్డారని, ఇకపై జరగదన్నారు. ప్రతి రోజూ 25 మెట్రిక్ టన్నులు చెత్త సేకరిస్తారని, దాని నుంచి సంపద సృష్టిస్తారన్నారు. మీ పట్టణంలో చెత్త కనిపించదని, భవిష్యత్తులో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని నాలుగు గ్రామాలకు సంబంధించి 1650 ఎకరాలు భూమికి పట్టాలు ఇవ్వడానికి అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నానని ప్రకటించారు. కందుకూరును ప్రకాశం జిల్లాలో కలపాలనే డిమాండ్ ఉందని, రాష్ట్రంలో అనేక సమస్యలున్నాయని, పరిశీలించి తప్పకుండా చూస్తామని హామీ ఇచ్చారు. స్వచ్ఛాంధ్ర కోసం కృషిచేసిన పలువురిని సన్మానించారు. సిఎం మాట్లాడుతూ గత ఐదేళ్లలో రాష్ట్రంలో నిర్లక్ష్యం జరిగిందని, దానిని తొలగించి వేగాన్ని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను పెంచిందన్నారు. 36 లక్షల టన్నులు తొలగించాం, 49 లక్షల మెట్రిక్ టన్నులు చెత్త ఇంకా ఉందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో అక్టోబర్ 2 నాటికి ఏ ఒక్క పట్టణంలో చెత్తలేకుండా చేస్తామన్నారు. గత ప్రభుత్వం చెత్తపై పన్ను వేసిందని, దాన్నే తీసుకొని ఆదాయం సృష్టించడానికి కృషిచేస్తున్నామన్నారు. వ్యక్తిగత గృహ నిర్మాణం ద్వార నెల్లూరులో 10 మెగావాట్ల్ వేస్ట్ ఎనర్జీ ప్రాజెక్టు పెడుతామని, రూ.330 కోట్లతో 620 మెట్రిక్ టన్నుల చెత్త తొలగిస్తామన్నారు. రాజమండ్రిలో 12 మెగావాట్ల్ కోసం రూ.340 కోట్లు, 640 టన్నులు చెత్తను వినియోగిస్తామన్నారు. ఇంకుడు గుంతలు రూ.60 కోట్లు ఇచ్చామన్నారు. 29 శాతం గ్రీన్ కవర్ ఉందని, దీనిని 50 శాతం చేయాలను నిర్ణయం తీసు కున్నామన్నారు. ప్రపంచలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని, గతేడాది కన్నా ఈ ఏడాది ఎక్కువయ్యాయన్నారు. వాతావరణ సమతుల్యం దెబ్బతింటే వర్షాలు, అతి వర్షాలతో నష్టపోతాయన్నారు. అదే విజయవాడలో జరిగిందన్నారు.డ్రగ్స్ విషయంలో యువత అలోచించాలన్నారు. 12 నెలలు ఒక్కో కార్యక్రమం తీసుకున్నామన్నారు. సోర్స్, రీసోర్స్ విషయంలో ప్రజల బాగస్వామ్యం పెంచడం, అనేక విషయాలను తీసుకున్నా మన్నారు. ఐదేళ్లలో ఆదాయం పెరగలేదని, అప్పులు విపరీతంగా చేశారన్నారు. గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్లు అప్పులుచేసిందన్నారు. ఆ అప్పునకు వడ్డీ, అసలు కట్టలేని పరిస్థితుల్లో ఉన్నామన్నారు. ఇటీవల ప్రభుత్వానికి అప్పులోళ్లు నోటీసులిచ్చారని, అప్పుచేసి, అప్పు చెల్లించామన్నారు. ఎనిమిది నెలల్లో ఎంతో చేశామని, ప్రజలకు ఏం చేయాలన్నా గల్లా పెట్టి ఖాళీగా ఉందన్నారు. రూ.1600 కోట్లు ఖర్చుపెట్టి గుంతలు లేని రోడ్లుగా మార్పుచేశామన్నారు. ఉచిత సిలిండర్లు, పింఛన్లు, అన్నా క్యాంటీన్లు ఏర్పాటుచేశామన్నారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ముసలి వాళ్లే కనిపిస్తున్నారని, యువత గ్రామాల్లో ఉండడం లేదని, ఇతర ప్రాంతాలకు వెళ్లడంలోపాటు జనాభా తగ్గిపోతుందన్నారు. జనాభాను పెంచే బాధ్యత అందరూ తీసుకోవాలన్నారు. అనేక దేశాల్లో ఇలాంటి సమస్యే కనిపిస్తున్నాయన్నారు. మంత్రి పొంగూరు నారాయణ, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, ఎంఎల్‌ఎలు సోమిరెడ్డి చంద్రమో హన్‌రెడ్డి, కాకర్ల సురేష్, ఒంగోలు ఎంఎల్‌ఎ దామంచర్ల జనార్ధన్, మాజీ ఎంఎల్‌ఎ దివి శివరాం, కలెక్టర్ ఒ. ఆనంద్, ఎస్‌పి కృష్ణ కాంత్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, సిడిఎం ఎ.సంపత్ కుమార్, నెల్లూరు మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీ పూజ తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా - పొగాకు కూలీ మృతి

మరో ఇద్దరికి గాయాలు



ప్రమాదానికి గురైన ట్రాక్టర్,

ప్రజాశక్తి - లింగసముద్రం : ప్రమాదవశాత్తు పచ్చాకు ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడడంతో మహిళ మతి చెందిన సంఘటన మండలంలోని ఆర్‌ఆర్‌పాలెం గ్రామంలో జరిగింది. వివరాల మేరకు మొగిలిచర్ల గ్రామానికి చెందిన పోతినేని కుమారి (45) ప్రతిరోజు వెళ్లే విధంగానే పచ్చాకు పనికి అందరితో కలిసి వెళ్లింది. ఆర్ఆర్ పాలెం గ్రామ సమీపంలో ఉన్న పొగతోటల్లో పచ్చాకు కొట్టుకొని ట్రాక్టర్లో తిరిగి వస్తున్న సమయంలో ఆర్ఆర్ పాలెం సమీపంలో ప్రమాదం జరిగింది. పచ్చాకు ట్రాక్టరు అదుపుతప్పి బోల్తాకొట్టడంతో ట్రాక్టర్ సైడు డోరు మీద కూర్చున్న కూలీలందరూ ఒక్కసారిగా కింద పడిపోయారు.వీరి మీద ట్రాక్టర్‌లోని పచ్చాకు పైనా పడడంతో ఒక్కసారిగా కూలీలందరూ కేకలు వేశారు. కొంతమంది వెంటనే తేరుకొని బయటికి రావడం జరిగింది. కుమారి పైనా ఎక్కువ మొత్తంలో పచ్చాకు పడటంతో ఊపిరాడక చనిపోయినట్లు తోటి కూలీలు చెప్పారు. కాపాడేందుకు తొందరగా పచ్చాకును తొలగిం చేందుకు ప్రయత్నించారు.అప్పటికే ఆలస్యం కావడంతో కుమారి చనిపోయింది. కుమారి మతి చెందడంతో బంధువులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఇదే ప్రమాదంలో మరో ఇద్దరు కూలీలు గాయపడడంతో వారిని హుటాహుటిన మెరుగైన వైద్యం కొరకు కందుకూరు తరలించారు. కేసు నమోదు చేసి కుమారి మతదేహాన్ని పోస్టుమార్టం కొరకు కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.



కుమారి మతదేహం వద్ద విలపిస్తున్న తల్లి

కుమారి కుటుంబ సభ్యులను

కబళించిన రోడ్డు ప్రమాదాలు

ట్రాక్టర్ ప్రమాదంలో చనిపోయిన కుమారి కుటుంబాన్ని ప్రమాదాలు వెంటా డుతు న్నాయి. ఆ కుటుంబంలో ఇప్పటివరకు ముగ్గురు చనిపోయారు. ముగ్గురు కూడా ప్రమాదాల్లోనే చనిపయారని గ్రామస్తులు తెలిపారు. గతంలో కుమారి భర్త ద్విచక్ర వాహనంపై లింగసముద్రం నుంచి మొగిలిచర్ల వెళుతున్న సమయంలో ఆర్‌ఆర్ పాలెం సమీపంలోని గొల్లపాలెం వద్ద ఆర్‌టిసి బస్సు ఢీకొని చనిపోయాడు.కుమారి చిన్న కుమారుడు ఆర్‌టిసి బస్సులో హైదరాబాద్ కు వెళుతున్న సమయంలో జరిగిన ప్రమాదంలో మృతిచెందాడు. ఇప్పుడు ట్రాక్టర్ ప్రమాదంలో కుమారి చనిపోవడంతో ఆ కుటుంబాన్ని ప్రమా దాలు వెంటాడటం బాధాకరమని గ్రామస్తులు విచారం వ్యక్తం చేశారు.

సాయిబాబా విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-సైదాపురం : మండలంలోని సిద్దలయ్య కోన గ్రామంలో షిరిడి సాయిబాబా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆలయ ధర్మకర్తలు రాష్ట్ర మాజీ మంత్రివర్యులు శిద్దా రాఘవరావు లక్ష్మీ పద్మావతి, శిద్దా సుధీర్ కుమార్ దంపతుల సౌజన్యంతో, గోల్డెన్ గ్రానైట్స్ జనరల్ మేనేజర్ ఆదూరి గిరిబాబు అరుణకుమారి దంపతుల ఆధ్వర్యంలో నిర్మించిన ఆలయంలో సాయిబాబా విగ్రహ ప్రతిష్ట శనివారం వైభవంగా జరిగింది. కార్యక్రమంలో యువ పారిశ్రామికవేత్త, రాష్ట్ర చాంబర్ ఆఫ్ కామర్స్ జోన్ చైర్మన్ శిద్దా సుధీర్ కుమార్ ప్రతిష్ట, ధ్వజస్తంభ కార్యక్రమాల్లో పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తశిద్దా సుధీర్ కుమార్ ను ఆలయ నిర్వాహకులు ఆలూరి గిరిబాబు అరుణకుమారి దంపతులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ, గూడూరు ఎంఎల్‌ఎ పాశం సునీల్, పలు మండలాల జెడ్‌పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, మైకా గనుల యజమానులు పాల్గొన్నారు.



ఆలయ ధర్మకర్త శిద్దా సుధీర్ కుమార్ ను సత్కరిస్తున్న గిరిబాబు దంపతులు

నేడు పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-కావలి

ప్రముఖ రచయిత, విశ్వోదయ బాలుర పాఠశాల పూర్వ విద్యార్థి, సయ్యద్ నసీర్ అహమ్మద్ రచించిన, "భారత స్వాతంత్ర్యోద్యమం - ఆంధ్ర ముస్లిముల చరిత్ర" పుస్తకాన్ని ఆదివారం రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంక్ భవనంలో ఆవిష్కరిస్తున్నట్లు టిడిపి సీనియర్ నాయకులు, జానోపకారి పత్రిక సంపాదకులు షేక్.మస్తాన్ ప్రకటనలో తెలిపారు. ఈ ఆవిష్కరణ సభకు రచయితతో పాటు, ముఖ్య అతిథిగా కావలి ఎంఎల్‌ఎ దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఈ సభలో విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్ రెడ్డి, అన్నదాత మణి, పుస్తక ప్రచురణ కర్త, నెల్లూరు సీనియర్ జర్నలిస్ట్, రచయిత ఈతకోట సుబ్బారావులు పాల్గొంటారని తెలిపారు. విశిష్ట అతిథులుగా డాక్టర్ ఎన్.ప్రభాకర నాయుడు, డాక్టర్ బెజవాడ రవికుమార్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పి.ఐ. జాఫర్ ఖాన్, చాకలకొండ శారద, ఎం.ఎస్.ఆర్. డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ జి.రాజ్‌కుమార్ చౌదరి, నలంద విద్యాసంస్థల అధినేత ఎమ్.డి. మజహర్ అహమ్మద్ పాల్గొంటారని, కనుక ప్రజలందరూ పాల్గొని, కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్యక్రమం నిర్వాహకులు పిలుపునిచ్చారు.

వేర్వేరు చోట్ల పొగాకు బ్యారన్లు దగ్ధం



ప్రజాశక్తి వలేటివారిపాలెం : మండలంలోని తూర్పుపోలినేని పాలెంలో పందిళ్ల శింగయ్యకు చెందిన పొగాకు బ్యారన్ శనివారం ఉదయం 6 గంటల సమయంలో దగ్ధమైంది. సుమారు రూ.7 లక్షలు నష్టం వాటిల్లినట్లు బాధితుడు శింగయ్య తెలిపారు. క్యూరింగ్ సమయంలో పొగాకు కర్రలు జారి గొట్టాలపై పడడంతో మంటలు వ్యాపించి అగ్ని ప్రమాదం జరిగినట్లు బాధితుడు శింగయ్య తెలిపారు. బ్యారన్‌లో సుమారు 10 క్వింటాళ్ల పొగాకు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం స్పందించి పరిహారం అందజేయాలని బాధితుడు సింగయ్య కోరుతున్నాడు.

కాకార్ల పాలెంలో.. మండలంలోని కాకర్లపాలెంలో పెయ్యాల మాలకొండయ్యా చెందిన పొగాకు బార్ని శనివారం సాయంత్రం 9 గంటల సమయంలో దగ్ధమై సుమారు రూ.7 లక్షలు నష్టం వాటిల్లినట్లు బాదితుడు మాలకొండయ్య తెలిపారు. క్యూరింగ్ సమయంలో పొగాకు కర్రలు జారి గొట్టాలపై పడడంతో మంటలు వ్యాపించి అగ్ని ప్రమాదం జరిగినట్లు బాధితుడు మాలకొండయ్య తెలిపారు. ప్రభుత్వం స్పందించి పరిహారం అందజేయాలని బాదితుడు మాలకొండయ్యా కోరుతున్నాడు.



కాకర్లపాలెంలో..

'కందుకూరు'కు చేయూతనివ్వండి..!

ముఖ్యమంత్రికి ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు విజ్ఞప్తి



సిఎం చంద్రబాబుతో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు

అన్ని విధాల వెనకబడి ఉన్న కందుకూరు నియోజకవర్గ అభివద్ధికి సహకారం అందించాలని సిఎం నారా చంద్రబాబునాయుడును ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు కోరారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం కందుకూరు పట్టణానికి వచ్చారు. కందుకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణంలో జరిగిన బహిరంగ సభలో ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడారు. గత కొన్నేళ్లుగా కందుకూరు మున్సిపాలిటీ పాలకుల నిర్లక్ష్యానికి గురైందన్నారు. కనీసం మట్టి రోడ్లు కూడా లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. మున్సిపాలిటీ ఎన్నికలు 2007 తర్వాత జరగలేదన్నారు. ఫలితంగా 15వ ఆర్థిక సంఘం నిధులు కూడా రాలేదని తెలిపారు. రోడ్లు, డ్రైన్లు వంటి చిన్న చిన్న సమస్యలు కూడా తీరని పరిస్థితి మున్సిపాలిటీలో ఉందన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని రోడ్ల విస్తరణ చేస్తే వ్యాపారస్తులు ఇబ్బందులు పడతారన్నారు. సమస్య పరిష్కారం కోసం నార్త్ బైపాస్ రోడ్డు మంజూరు చేయాలని నాగేశ్వరరావు కోరారు. ఈ సమస్యలు పరిష్కారం అయితే కొద్ది నెలల్లో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించి ముఖ్యమంత్రికి బహుమతిగా ఇస్తామని ఎంయల్ఎ అన్నారు. వర్షపునీరు సముద్రం పాలవుతుందని, వీటిని ఉపయోగించుకోవడానికి చేక్‌డ్యామ్‌లు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని నాగేశ్వరరావు కోరారు. రామాయపట్నం పోర్టు నిర్మాణానికి 'మీరు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో శంకుస్థాపన చేశారు. ఆ పనులు ఇప్పుడు కొనసాగుతున్నాయి. పోర్టు వద్ద పేపర్ మిల్లు నిర్మాణానికి శంకుస్థాపన చేసినప్పటికీ గత ప్రభుత్వం పేపరు మిల్లు రాకుండా వెల్లగొట్టిందని దాని ఫలితంగా ఈ ప్రాంత రైతులకి మేలు జరగలేదన్నారు. బిపిసిఎల్ ప్రాజెక్టు కందుకూరు నియోజకవర్గానికి మంజూరు చేసినందుకు నాగేశ్వరరావు కతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం అనాలోచితంగా ప్రకాశం జిల్లాలో ఉన్న కందుకూరుని నెల్లూరు జిల్లాలో కలిపారని దీనిని తిరిగి ప్రకాశం జిల్లాలో కలపాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రిని నాగేశ్వరరావు కోరారు. 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒంగోలును కాదని వంద కిలోమీటర్ల పైగా ఉన్న నెల్లూరులో కందుకూరుని కలపటం ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా ఉందని తెలిపారు. ప్రకాశం జిల్లాలో కందుకూరుని కలపటానికి చర్యలు తీసుకోవాలని నాగేశ్వరరావు ముఖ్యమంత్రిని కోరారు.భూముల సమస్యని ఎంఎల్‌ఎ సిఎంను అడగగా పరిష్కారానికి తప్పకుండా చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారు.అధికారులు అక్కడిక్కడే భూముల సమస్య పరిష్కారానికి వివరణ ఇచ్చారు.నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ దగదర్తి వద్ద ఎయిర్ పోర్టు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సిఎంను కోరారు.

ఎంఆర్‌ఎఫ్ సెంటర్ ప్రారంభం

స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు శనివారం కందుకూరుకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మున్సిపాలిటీ పరిధిలోని దూబగుంటలో పలు అభివద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కండి మినరల్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సహకారంతో దూబగుంట వద్ద 45 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన మెటీరియల్ రీసైక్లింగ్ ఫెసిలిటీ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. యంత్ర పనితీరును నిశితంగా పరిశీలించి సిబ్బంది నుండి వివరాలు సేకరించారు. సిఎం వెంట రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, దగుమాటి కష్ణారెడ్డి, విజయ్ కుమార్, కాకర్ల సురేష్, ఎం ఎం కొండయ్య, కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కష్ణ కాంత్, సి డి యం ఎ సంపత్ కుమార్, నెల్లూరు మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీ పూజ ఉన్నారు.



దూబగుంటలో కలయ తిరిగిన చంద్రబాబు

ప్రజాశక్తి-కందుకూరు

సిఎం నారా చంద్రబాబు నాయుడు స్వచ్ఛాంధ్ర ,స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొనేందుకు కందుకూరు నియోజవర్గంలోని దూబగుంట గ్రామ పర్యటనకు శనివారం వచ్చారు. ఎటువంటి ఆర్భాటాలకు తావు లేకుండా సామాన్య వ్యక్తిలా ముఖ్యమంత్రి దూబగుంట గ్రామం నలుచెరుగులా పర్యటించడంతో గ్రామస్తులు ఆనందపరవశులయ్యారు. తొలుత దూబగుంటలో పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించిన ముఖ్యమంత్రి గ్రామంలో భీమని హరికష్ణ ఇంటిలో ఇంకుడుగుంతను పరిశీలించారు. అనంతరం మరో గ్రామస్తురాలు గొర్రెపాటి సుశీల ఇంటి వద్ద ఆగి తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా సేకరిస్తున్నారా అని విచారిస్తూ ముందుకు సాగారు. అదే దారిలో ఎన్ సి సి విద్యార్థులు చక్కగా వరుస క్రమంలో నిలబడి సిఎంను సాదరంగా గౌరవించారు. అనంతరం బెల్లంకొండ వెంకటేశ్వర్లు అనే ముదుసలి ఇంటి వద్ద ఆగి వారిని పరామర్శించిన సిఎం ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ అందుతుంటా అని ఆరా తీశారు. వారు సేంద్రీయ పద్ధతిలో సాగుచేసిన అరటిపండ్ల గెలను సిఎంకు ఆప్యాయంగా అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి దూబగుంట కుంట వద్ద ప్లాంటేషన్‌ను పరిశీలించారు. గ్రామ మహిళలు ఆత్తింటి గోవర్ధిని, సుమలత, రమాదేవి, వీణ, భారతిలతో సిఎం మాట్లాడారు.సుమలత మాట్లాడుతూ పరిశుభ్రతను పెంపొందించడానికి స్వచ్ఛాంధ్ర 5 సూత్రాలైన వ్యక్తిగత పరిశుభ్రత, ఆహార పరిశుభ్రత, ఇల్లు పరిసరాల పరిశుభ్రత, నీరు, గాలి పరిశుభ్రత, సామాజిక పరిశుభ్రత తదితర అంశాలను తాను ఆచరించడమే కాకుండా గ్రామస్తులకు సైతం అవగాహన కల్పిస్తున్నానన్నారు. దీంతో తో ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేస్తూ అందరూ ఇటువంటి చైతన్యం కలిగి ఉండాలన్నారు. అనంతరం బస్‌లోనే భోజనం చేసి వ్యవసాయ మార్కెట్ కమిటీ లో ఏర్పాటు చేసిన ప్రజలతో ముఖాముఖి కార్యక్రమానికి వెళ్లారు. సిఎం వెంట మంత్రులు పొంగూరు నారాయణ, డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు,కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కష్ణ కాంత్, సి డి యం ఎ సంపత్ కుమార్, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ చైర్మన్ పట్టాభి, నెల్లూరు మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీ పూజ, మాజీ శాసన సభ్యులు దివి శివరాం పాల్గొన్నారు.



దూబగుంటలో పర్యటిస్తున్న సిఎం చంద్రబాబు

తపాలా సేవలు ప్రజలకు చేరువ

ప్రజాశక్తి-నెల్లూరు : తపాలా శాఖ ద్వారా ప్రజలకు అందించే అన్నీ సర్వీసులను ప్రజలకు చేరువయ్యేలా పనిచేయాలని ఎపి సర్కిల్ సిపిఎంజి అసిస్టెంట్ డైరెక్టర్ జి.శివనాగరాజు పిలుపు నిచ్చారు. శనివారం ఆయన నెల్లూరు పోస్టల్ డివిజన్ కార్యాలయానికి విచ్చేశారు. పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, పోస్టల్ సేవింగ్స్ బ్యాంకు, ఇండియా పోస్ట్ పెమెంట్ బ్యాంకు సర్వీసులపై సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ప్రధాన తపాల కార్యాలయం, ఏకె నగర్ పోస్ట్ ఆఫీసు, దర్గామిట్ట , స్టోన్‌హౌస్‌పేట పోస్టాపీసు సిబ్బంది పాల్గొన్నారు. సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టు ఆఫీసెస్ కె.శ్రీనివాస్, ఏఎస్‌పి, ఐపిఓ, పోస్ట్‌మాస్టర్ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పోషణ బీ' ఆడాయి బి కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు మూడు రోజులుగా జరుగు తున్న శిక్షణ తరగతులు శనివా రంతో ముగిశాయి. ఈ సందర్భంగా కార్య కర్తలు ప్రదర్శిం చిన టీఎల్ఎమ్ను ఎంపిడిఒ నరేంద్రదేవ్, ఎంఇఒ మల్లిఖా ర్జునరావు పరిశీలిం చారు. ఎంపిడిఒ నరేంద్రదేవ్ మాట్లా డుతూ ఫ్రీ స్కూల్ పిల్లలను గుర్తించి అంగన్ వాడీ కేంద్రాలకు వచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు సమయ పాలన పాటిం చాలని సూచించారు. సూపర్‌వైజర్ సునీత, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - గుడ్లూరు రూరల్ : మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు చేవూరు జడ్పీహెచ్ స్కూల్లో పోషణ బి పడాయి బి ట్రైనింగ్ క్లాసులను నిర్వహించారు. సిడిపిఒ అరుణ పాల్గొన్నారు కార్యకర్తలకు పోషణాభి పడాయి బి లో భాగంగా ఈరోజు కార్యకర్తల ఉద్దేశించి దివ్యాంగుల పిల్లలను గుర్తించి పిల్లల తల్లిదండ్రులకు పిల్లల పెంపకం పద్ధతులపై అవగాహన కల్పించడం ఎలా అనే దాని గురించి సూచనలు చేశారు. ఐసిడిసి సూపర్వైజర్ కామేశ్వరి పాల్గొన్నారు



ప్రజాశక్తి-బిట్రగుంట బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీలోని జెడ్‌పి పాఠశాలలో శనివారం అంగన్‌వాడీ కార్యకర్తల అవగాహన కార్యక్రమాన్ని సిడిపిఒ సౌజన్య నిర్వహించారు. బోగోలు మండలంలోని కావలి సెక్టార్ కావలి, బోగోలు, దగదర్తి, అల్లూరు మండలాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న 1080 మంది కార్యకర్తలకు పోషణ్‌బీ - పడాయిబీ అనే కార్యక్రమాన్ని అంగన్‌వాడీ సూపర్వైజర్ల ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు.సూపర్వైజర్లు కోటేశ్వరీ, సుప్రజ, సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

పలుచోట్ల 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్'

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలో పలు ప్రభుత్వ కార్యాలయాల్లో డివిజన్ ప్రాంతాల్లో అధికారులు స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయ పరిసర ప్రాంతాలను ఉద్యోగులు శ్రమదానం చేసి పరిశుభ్రపరిచారు. 54 డివిజన్ ప్రాంతాల్లో నగర పాలక సిబ్బంది శ్రమదానం చేశారు.విద్యుత్ భవన్ లో శ్రమదానం చేసి పరిసరాలను పరిశుభ్రం చేసారు. జిల్లాలోని అన్ని విద్యుత్ కార్యాలయలలో ఈ కార్యక్రమం నిర్వహించారు.



కేంద్ర బడ్జెట్‌పై దశలవారి పోరాటాలు

ప్రజాశక్తి-నెల్లూరు

పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై సర్వత్రా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం కార్పొరేట్, పెత్తందారులకు లాభం చేకూరే విధంగా ఉందని, సామాన్య, మధ్య తరగతి ప్రజలకు ఏ మాత్రం ఉపయోగపడే విధంగా లేదంటూ వామపక్ష పార్టీలు దేశ వ్యాప్త నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు రంగం సిద్ధమయ్యాయి. అందులో భాగంగా వామపక్షపార్టీలు నగరంలో రౌండ్‌టేబుల్ సమావేశాలు విజయవంతంగా నిర్వహించాయి. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఉపాధి హామీ పతకానికి కేటాయించిన నిధులు, విద్య, వైద్యం రంగాలకు కేటాయించిన నిధుల్లో కోత విధించడంపై పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయానికి కనీస మద్దతు ధర ప్రకటించకుండా బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి నష్టం చేకూరే విధంగా కేటాయింపులు చేశారంటూ వామపక్షపార్టీల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా మహిళలకు పౌష్టికాహారం పంపిణీ చేసేందుకు, వారి ఆరోగ్య శ్రేయస్సు కోసం పనిచేస్తున్న ఐసిడిఎస్‌కు సైతం ఈ బడ్జెట్‌లో కోత విధించడాన్ని మహిళా సంఘాలు తప్పుబడుతున్నాయి. ఈ క్రమంలో అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలంటూ, గ్రాడ్యుటీ వడ్డీతో సహా చెల్లించాలని డిమాండ్ చేస్తూ భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు జిల్లా అంగన్‌వాడీ కార్యకర్తలు లేఖలు రాసి స్పీడ్‌పోస్టు చేశారు. అదే విధంగా వారి న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా అన్ని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాల ఎదుట అంగన్‌వాడీలు 17వ తేదీన ధర్నా కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధపడుతున్నారు. ఇదిలా ఉంటే మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, కేంద్ర బడ్జెట్‌లో భోజన పథకానికి అవసరమైన నిధులు కేటాయించకపోవడం దారుణమంటూ ఆదివారం నగరంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపు నిచ్చారు. నగర పాలక సంస్థలో డిప్యూటీ మేయర్ స్థానానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రభుత్వం నుంచి నోటిఫికేషన్ విడుదల చేయడంతో అధికారపక్షం, ప్రతిపక్షం పోటా పోటీగా మైనార్టీ అభ్యర్థులను డిప్యూటీ మేయర్ స్థానానికి పోటీకి నిలిపాయి. ఎన్నిక చివరి వరకు అధికార పక్షం, ప్రతిపక్షం పోటీ పడి ఎత్తుకు పైఎత్తులు, వ్యూహరచనలు చేశాయి. చివరకు అధికార పార్టీ ఊహించని విధంగా రాజకీయ ఎత్తుగడ వేసి డిప్యూటీ మేయర్ స్థానానికి ఇండిపెండెంట్ అభ్యర్థిగా మైనార్టీ వర్గానికి చెందిన వారిని నిలిపి విజయాన్ని కైవసం చేసుకుంది. ఈ క్రమంలో ప్రతిపక్ష పార్టీ నాయకులు తమ పార్టీ గుర్తుపై ఎన్నికల్లో పోటీ చేసి కార్పొరేటర్లుగా గెలుపొందిన వారు అందరూ డిప్యూటీ మేయర్ స్థానానికి వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వారికే ఓట్లు వేయాలని 42మందికి విప్ జారీ చేసింది. అయితే టిడిపిలో చేరిన కార్పొరేటర్లు రాజకీయ నిపుణులను సంప్రదించి వారి సలహాలు, సూచనలు తీసుకొని తమకు ఇష్టమైన ఇండిపెండెంట్ అభ్యర్థికి 40మంది ఓట్లు వేయగా, ఇద్దరు మాత్రం ఓటింగ్‌లో పాల్గొనకుండా తటస్థంగా వ్యవహరించారు. వీరందరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వైసిపి నాయకులు డిప్యూటీ మేయర్ ఎన్నికలకు ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించిన జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వైసిపి నాయకులు చేసిన ఫిర్యాదును తిరస్కరణకు గురైంది. ఈ నేపథ్యంలో డిప్యూటీ మేయర్ ఎన్నిక వ్యవహారంపై వైసిపి నాయకులు కోర్టును ఆశ్రయించే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తుంది.

వీక్షణం

నిందితులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి-కావలి : తమిళనాడులో అగ్రవర్ణాల ఇంటి ముందు బులెట్ బైక్‌ను నడిపారనే నెపంతో దళిత యువకుడి చేతులు నరికారని, ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ఆ ఘటనకు పాల్పడిన నిందితులను అరెస్టు చేయాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎస్.మల్లి మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రం శివగంగ జిల్లాలోని మానమదురై మండలం గ్రామంలో డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్న అయ్యప్ప అనే యువకుడు అగ్రవర్ణాల ఇళ్ల ముందు బులెట్ బైక్ నడిపారని ఆ దళిత విద్యార్థి చేతులు అతిదారుణంగా నరికారని తెలిపారు. దారుణమైన సంఘటన జరిగినప్పటికీ తమిళనాడు ప్రభుత్వం స్పందించలేదన్నారు. బిజెపి ప్రభుత్వం కూడా అగ్రవర్ణాల వారిని మందలించలేదని తెలిపారు. చౌటూరి వెంకటరత్నం, చలంచర్ల లక్ష్మయ్య, నరసింహులు, వరుసు నరసింహం, విద్యార్థి నాయకుడు మధన్, పి.శ్రీనివాసులు, జిల్లా వాసు ఉన్నారు.

ఉపాధ్యాయులతో క్లస్టర్ సమావేశం

ప్రజాశక్తి-ఉదయగిరి : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉదయగిరి క్లస్టర్ సమావేశాన్ని ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు శనివారం నిర్వహించారు. మాట్లాడుతూ ప్రతినెలా మూడో శనివారం మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 5గంటల వరకు క్లస్టర్ సమావేశాలు జరుగుతుంటాయన్నారు. ఈ సమావేశానికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తప్పక హాజరు కావాలన్నారు. క్లస్టర్ సమావేశాలకు ఎక్కువమంది ఉపాధ్యాయులు హాజరు కావడంతో వారి బోధన నైపుణ్యాలు, బోధనా పద్ధతులు అందరి ఉపాధ్యాయుల సమక్షంలో చర్చించుకోవడానికి సులభంగా ఉంటుందని తెలిపారు. క్లస్టర్ సముదాయ చైర్మన్ వి.బాలకోటయ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు న్నారు.

వేమన పద్యాలపై పోటీలు

ప్రజాశక్తి-కావలి : కావలి రామ్మూర్తిపేట షిర్డీసాయి మందిరం వద్ద ఉన్న కలయిక విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు వేమన జయంతి సందర్భంగా శనివారం వేమన శతక పద్య-తాత్పర్య పోటీలు విజయవంతంగా నిర్వహించారు. ఉమాశర్మ - ఎన్.సాయిరాం ప్రసాద్, కావలి ఘంటసాల సూరిశెట్టి రామచంద్ర రావు, కొల్లా మాధవరావులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. విజేతలకు మంగళవారం 18న జరిగే వేమన జయంతిసభలో బహుమతులు అందజేస్తామని కలయిక విజ్ఞాన కేంద్రం బాధ్యులు ఇలీంద్ర లావణ్య, జి.రాంప్రసాద్, సి.శారద (అడ్వైజర్), చంద్రశేఖర్, హరనాథ్, తదితర కార్యవర్గ సభ్యులు కోరారు.

కందుకూరుపై సిఎం వరాల జల్లు..

- 1800 ఎకరాల భూ సమస్యకు మోక్షం
- మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.50కోట్లు మంజూరు

ప్రజాశక్తి-కందుకూరు



సభలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు

కందుకూరు నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లారు. స్వర్ణ ఆంధ్ర, స్వర్ణ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కందుకూరులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద జరిగినసభలో ఎంఎల్ఎ పలుసమస్యలను ప్రస్తావించారు. ముఖ్యమంత్రి కొన్ని హామీలిచ్చారు. కందుకూరు చుట్టుపక్కల నాలుగు గ్రామాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న భూ సమస్యను ఇంటూరి నాగేశ్వరరావు ఈ సందర్భంగా ప్రధానంగా ప్రస్తావించారు. రైతులకు చెందిన సుమారు 18 వందల ఎకరాలు, గర్భ కంద్రిగా రికార్డుల్లో ఉన్నాయని, దానివల్ల భూముల అమ్మకాలు కొనుగోలు జరగడం లేదన్నారు. క్రయవిక్రయాలు లేక రైతులు నష్టపోతున్నారని, కనీసం ఆడపిల్లల పెళ్లిళ్లు చేయాలన్నా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. వెంటనే ఆ భూముల రిజిస్ట్రేషన్లు జరిగేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వేదికపైనే చంద్రబాబు హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో కందుకూరు నియోజకవర్గంను ప్రకాశం జిల్లా నుంచి విడదీసి నెల్లూరు జిల్లాలో కలపడాన్ని ఎమ్మెల్యే గుర్తుచేస్తూ గతంలో ఇచ్చిన హామీ మేరకు కందుకూరును తిరిగి ప్రకాశం జిల్లాలోని ఉంచాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు చంద్రబాబు నాయుడును కోరారు. చంద్రబాబు ఈ విషయంలో స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంతో ప్రజలకు సంతృప్తి కలగలేదు. స్పష్టమైనా చెప్తారని సభలో ఉన్న వారునిరుత్సాహం అడిగారు. సమావేశానికి దాటవేస్తూ జిల్లావిషయం మాట్లాడారు. కందుకూరు పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరాల జల్లు కురిపించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రస్తావించిన అంశాలలో భూ సమస్య. కందుకూరు చుట్టుపక్కల వెంకటాద్రిపాలెం, దూబగుంట, ఎర్రగుంట పాలెం, మహదేవపురం, గ్రామాల్లోని 1800 ఎకరాల భూమి, చాలా సంవత్సరాలుగా గర్భకంద్రిగ భూములుగా రికార్డులలో నమోదైంది. దానివల్ల భూముల క్రయవిక్రయాలు నిలిచి పోయాయి. ఆర్థిక ఇబ్బందులతో భూమి అమ్ముకోవాలనుకున్నా కుదరక రైతులు అగచాట్లు పడుతున్నారు. భూ సమస్యను పరిష్కరించాలని కోరగా దానికి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సదరు భూములను ఆన్‌లైన్‌లో గర్భకంద్రిగ భూముల నుంచి తొలగిస్తూ జిఒ విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. మున్సిపాలిటీలో తాగునీటి సరఫరా, రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణం తదితర అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కోసం రూ.50 కోట్లు మంజూరు చేస్తున్నట్లు సిఎం ప్రకటించారు. నిరుద్యోగ యువతకు మేలు జరిగేలా కందుకూరులో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. కందుకూరు నియోజకవర్గంను తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపే విషయంలో ముఖ్యమంత్రి పునర్విభజన అంశంపై కొన్ని సమస్యలు ఉన్నాయని చెబుతూ, వీలైనంత త్వరగా ప్రకాశం జిల్లాలో కలిపే విధంగా నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి చెప్పడం కొసమెరుపు. రామాయపట్నం పోర్టు, బిపిసిఎల్ రిఫైనరీకి సంబంధించి భూ సేకరణ విషయంలో రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. రైతులు మంచి మనసుతో ముందుకు వచ్చి పరిష్కారం కోసం భూములు ఇవ్వాలని ముఖ్యమంత్రి చెప్పడం చేశారు. చివరగా ఎంఎల్ఎ మాట్లాడుతూ రైతు సమస్యపై స్పందించి పరిష్కారం చూపిన ముఖ్యమంత్రికి 4 గ్రామాల రైతుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మంత్రులు పొంగూరు నారాయణ, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కలెక్టర్ ఓ ఆనంద్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి రామ్ పాల్గొన్నారు.



అభ్యంతరం వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయ సంఘాలు

క్లోజింగ్ అటెండెన్స్ లాక్ దారుణం

- తీవ్రంగా ఖండించిన ఉపాధ్యాయ సంఘాలు

ప్రజాశక్తి-మర్రిపాడు

క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాల క్లోజింగ్ టైం 5 గంటలకే ఉన్నప్పటికీ, 6 గంటల వరకు అటెండెన్స్ పడకుండా లాక్ చేయడాన్ని ఉపాధ్యాయ సంఘాలు తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో సుదూర ప్రాంతాల్లో హాజరైన ఉపాధ్యాయులు, ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయులు, బస్సు సౌకర్యం లేని ప్రాంతాల్లో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న సీనియర్ ఉపాధ్యాయులకు ఇది ఎంతో ఇబ్బంది కలిగించే విషయమని, ఉపాధ్యాయులు రాత్రికి ఎప్పుడో గానీ ఇంటికి చేరే పరిస్థితి లేదని, ఇంతటి కఠిన వైఖరిని ఉపాధ్యాయులపై ప్రభుత్వ అధికారులు చూపించడం సమంజసం కాదని, ఉపాధ్యాయుల సంఘాలు తీవ్రంగా ఖండిస్తూ వెంటనే సమయాన్ని మార్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణమే ఉపాధ్యాయులను ఇబ్బందిపెట్టే అసంబద్ధ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలన్నారు.

పి.ఎ.కు ఎంఎల్ఎ పరామర్శ

ప్రజాశక్తి-కావలి : సర్వైకల్ ప్రాబ్లమ్‌తో బాధపడుతూ అపోలో హాస్పిటల్‌లో శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటికి చేరుకున్న తన పి.ఎ. సాయికుమార్‌ను శనివారం ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకున్నారు. వైద్యుల సూచనలు పాటిస్తూ త్వరితగతిన కోలుకోవాలని ఆయన కోరారు. ఆయనవెంట టిడిపి నాయకులు గుత్తికొండ కిషోర్ బాబు, జి.రాజ్‌కుమార్‌చౌదరి, తదితరులున్నారు.

'ప్రకాశం' విద్యార్థులకు సిఎం హాయ్..

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు ప్రకాశం కాలేజీ విద్యార్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విక్టరీ చూపిస్తూ బస్సు నుంచి పలకరించటం జరిగింది. శనివారం కందుకూరు పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి దూబగుంటకు వెళ్లే మార్గమధ్యలో ఉన్న ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ వద్ద కాలేజీ విద్యార్థులు నిలబడి థాంక్యూ సిఎం సార్ అంటూ కళాశాల టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కంచర్ల విజయ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్లకార్డులు చూపిస్తూ సందడి చేయడం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బస్సు తలుపు తీయించి విద్యార్థులకు విక్టరీ చూపిస్తూ చేతులు ఊపి పలకరించారు.



కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తున్నాం..


ప్రజాశక్తి-నెల్లూరు



మాట్లాడుతున్న ఆలూరు తిరుపాలు

కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌ను సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ వ్యతిరేకిస్తూ తీర్మానం చేసినట్లు జిల్లాకమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు తెలిపారు. బాలాజీ నగర్ ఆఫీసులో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేదలు సంపాదించుకున్న సొమ్మును పెట్టుబడి దారులకు పంచిపెట్టిన కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వ్యతిరేకించి కరపత్రాల ద్వారా ప్రచారం చేయాలని గ్రామ సచివాలయాలలో అర్జీలు ఇవ్వాలని, గ్రామాలలో గ్రూప్ మీటింగులు వేసి అవగాహన కల్పించాలని అనంతరం 20వ తేదీ రూరల్ తహశీల్దార్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించాలని కోరారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయం కానీ రాష్ట్రానికి ప్రత్యేక హోదా విషయం గాని ప్రస్తావించక పోవడాన్ని సిఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ప్రతిపక్ష స్థానంలో ఉన్న వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాట్లాడక పోవడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో రూరల్ మండల కార్యదర్శి పూడిపర్తి జనార్ధన్, ఎంపి రమణ, నాయకులు బాలు, ఆదిశేషయ్య, జానా లక్ష్మీ ప్రసాద్, ఏ అనిల్, శ్రీపతి వెంకయ్య, నాగరాజు, ఎడవల్లి రమణయ్య, పర్చూరు ప్రభాకర్, శ్రీపతి దయాకర్, జి వెంకటేశ్వర్లు, కామాక్షయ్య పాల్గొన్నారు.

వెల్ఫేర్ అసిస్టెంట్‌పై ఎంపిడిఒకు ఫిర్యాదు



ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని కొండాయపాలెం సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్‌పై సర్పంచ్ సత్తెనపల్లి వరలక్ష్మి శ్రీరాములు శనివారం ఎంపిడిఒ అప్పాజీకి ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యపై సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌ను పరిష్కారం అడగ్గా ఆయన నిర్లక్ష్య సమాధానంతో అవహేళనతో మాట్లాడారని వాపోయారు. తాము దళితులమని భావనతో చులకనగా చూస్తున్నారని, నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్న సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒను కోరారు. ఇలాంటివి మళ్లీ జరగకుండా ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

మహిళకు 'మన్నేటి' ఆర్థికసాయం

ప్రజాశక్తి - ఉదయగిరి : పట్టణానికి చెందిన వెంకటమ్మని నిరుపేద మహిళకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన ఫౌండేషన్ అధినేత మన్నేటి వెంకటరెడ్డి శనివారం ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా పెద్దకర్మ కార్యక్రమానికి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారని వెంకటమ్మ తెలిపారు. అనంతరం మన్నేటి వెంకటరెడ్డికి ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు మట్ల లక్ష్మయ్య, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం ముందుచూపు..



మొక్కకు నీళ్లు పోస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే మంచి ఆలోచనతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీసిఎం పవన్‌కళ్యాణ్ స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని తీసుకువచ్చారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు పురపాలక పరిధిలోని ఏర్పాటు చేసిన స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం అలగనాథస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ మేరకు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ దివస్ జరుపుకోవడం సంతోషకరమన్నారు. ప్రతినెలా మూడో శనివారం ఈ కార్యక్రమం అన్ని ప్రాంతాల్లో జరగాలనేదే సిఎం చంద్రబాబు నాయుడు ఆలోచన అని తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గం గత పదేళ్లుగా అభివృద్ధిలో వెనుకబడిందని, 12యేళ్ల క్రితం శంకుస్థాపన చేస్తే మళ్లీ తానే దానిని ప్రారంభించే పరిస్థితులు వచ్చాయన్నారు. అనంతరం అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం రోడ్డు భద్రతకు నిబంధనలు ప్రచార స్టిక్కర్లను వాహనాలకు ఏర్పాటు చేసుకొని కార్యక్రమాన్ని లాంఛనంగా జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, ఆర్‌డిఒ పావని, టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, నాయకులు కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, ఇందూరు వెంకట రమణారెడ్డి, గొట్టి గుండాల బుజ్జిరెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, బిజెపి సీనియర్ నాయకులు కుడుముల సుధాకర్ రెడ్డి, జనసేన ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్, కమిషనర్ గంగా ప్రసాద్, తహశీల్దార్ సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పరిసరాల శుభ్రత ప్రగతికి మెట్టు, స్వచ్ఛత అనేది ప్రజల జీవన విధానం కావాలని ప్రజల ఆలోచనకు ప్రతిరూపం కావాలని ఎపి ప్రభుత్వం అందులో భాగంగా శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని తీసుకువచ్చారని ఆత్మకూరు ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లో నిర్వహించారు. ఆయా గ్రామ పంచాయతీలకు కేటాయించిన పంచాయతీ ప్రత్యేక అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు ఇతర ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాలను నిర్వహించారు.

ప్రజాశక్తి-కావలి : కావలి మున్సిపల్ అధికారులతో కలిసి కావలి పట్టణం 10వ వార్డులో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్' కార్యక్రమంలో ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. కావలి పట్టణం 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్'లో అయన వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు. విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది ప్రజలతో కలిసి 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్' జెండా ఊపి ర్యాలీలో నిర్వహించారు. అనంతరం ఆయన ప్రజలకు డస్ట్‌బిన్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కావలి మున్సిపాలిటీ డి.ఇ. సాయిరాం, ఆర్ఐ ఫణికుమార్, హెల్త్ ఆఫీసర్ బషీర్, టిడిపి నాయకులు కల్లగుంట మధుబాబు నాయుడు, వల్లేరి వెంకట కిరణ్ కుమార్, షేక్ అలహర్, వై.వెంకటేశ్వర్లు, బి సారథి, అభిషేక్, వి అద్రిజ, తదితరులు పాల్గొన్నారు.

జెబి కళాశాలలో.. జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా శనివారం కళాశాల సిబ్బంది, విద్యార్థులు సమావేశమై స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేసి పరిశుభ్రత నినాదాలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్ర హ్మణ్యం నాయుడు, స్వయం ఉపాధి కోర్సుల సంచాలకులు డాక్టర్ ఆర్.మాల్యాద్రి, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్‌లు పి.నాగేశ్వరరావు, ఆయుబ్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్ రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్ రెడ్డి విద్యార్థులను అభినందించారు.

ప్రజాశక్తి-కొడవలూరు : పరిసరాల పరిశుభ్రతపై మహిళలు చొరవ చూపాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. ఆమె శనివారం కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం పంచాయతీలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మందిపాటి. ప్రవీణ్ కుమార్ రెడ్డి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు కరకటి .మల్లికార్జున టిడిపి నాయకులు బెజవాడ వంశీకష్టారెడ్డి, తువ్వర .ప్రవీణ్ కుమార్, నాసిన ప్రసాదు, మందిపాటి .రమణారెడ్డి, జొన్న శివకుమార్, గరికిపాటి రాజా పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : ప్రతి మూడవ శనివారం గ్రామాలలో నిర్వహించే స్వచ్ఛఆంధ్రా - స్వచ్ఛదివస్ కార్యక్రమం జయప్రదంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని తూర్పు చెన్నంపల్లి పంచాయతీలో ఎంపిడిఒ వేణుగోపాలరావు పాల్గొని ఇంకుడు గుంతలను పరిశీలించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి నాగురువల్లి, ఎపిఒ ఆజాన్‌ఖాన్, ఎంఆర్‌సి వి.రమణయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : వెంకట్రావుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంను టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన ఫౌండేషన్ వ్యవస్థాపకులు మన్నేటి వెంకటరెడ్డి శనివారం నిర్వహించారు. సర్పంచ్ సత్తెనపల్లి వరలక్ష్మి, శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శి నాగూర్‌బీ, నాయకులు మట్ల లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్రా, స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఎంపిడిఒ కార్యాలయంలోని చెత్తను శుభ్రం చేశారు. ఇఒపిఆర్‌డి కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛదివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం బ్రాహ్మణక్రాక గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ నీటి సరఫరా, పారిశుధ్య శాఖ కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ భవనాన్ని ఎంఎల్ఎ కాకర్ల సురేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి గోచిపాతల వెంకటరమణయ్య, మండల కన్వీనర్ పులిగుంట మధుమోహన్ రెడ్డి, దగుమాటి మాల్యాద్రి రెడ్డి, తిరుపతి రెడ్డి, చల్ల హనుమాన్ రెడ్డి, కొండప నాయుడు, దశ రామయ్య, లింగంగుంట వెంకటేశ్వర్లు, కంచర్ల వెంగపనాయుడు, మండల యువత అధ్యక్షులు తిరుమలరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

కస్తూర్బా విద్యాలయంలో తనిఖీ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో జిల్లా జిసిడిఒ టి.మమత ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల పరిసరాలను, స్టోర్‌రూమ్, వంటగదిని, రికార్డులను పరిశీలించినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కల పెంపకంపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి-కోవూరు : గ్రామాల్లో పర్యావరణ పరిరక్షణకు గానూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టాలని జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కె. కుమార్ రాజా పిలుపునిచ్చారు. కోవూరులోని పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయంలో శనివారం మొక్కలు నాటే కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో గ్రంథాలయ బాండాగారి జె. సురేంద్రరెడ్డి, హెచ్ఎం కె. భారతి, పద్మలత, రిటైర్డ్ ఉద్యోగులు ఆర్. సత్యనారాయణ, జి.శంకరయ్య, జి.యానాది రెడ్డి, ఆర్టీసీ ఉద్యోగి ఎస్.శ్రీనివాసులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ ఏజెంట్ శ్రీనివాసమూర్తి మృతి

ప్రజాశక్తి-కావలి : కావలి గ్రామానికి సంబంధించిన అగ్రిగోల్డ్ సీనియర్ ఏజెంట్ జి.శ్రీనివాస మూర్తి (75) శనివారం అనారోగ్యంతో మరణించారు. మూర్తి గతంలో అగ్రిగోల్డ్‌లో సీనియర్ ఏజెంట్‌గా పని చేసి ఉన్నారు. ఆయన చేర్పించిన కస్టమర్ల నగదుతోపాటు ఆయన నగదు కూడా కంపెనీలో ఉండి పోవడంతో మానసిక వేదనతో చనిపోయారు. ఈ మేరకు అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున పెద్దలు జి.వి. ప్రసాద్, వి.తిరుపతి రావు, శంకరయ్య, రాధాకృష్ణ, శివయ్య, రంగయ్య, మస్తాన్ వీళ్ళందరూ కూడా మృతదేహానికి నివాళులర్పించారు. మరొక చావు లేకుండా ప్రభుత్వం సమస్యను పరిష్కారం చేయాలని కోరుతున్నామన్నారు.

అంగన్‌వాడీల ధర్నా జయప్రదానికి పిలుపు

17వ తేదీన సెక్టార్ కార్యాలయాల ఎదుట జరిగే ధర్నా కార్యక్రమాలకు పలుచోట్ల నోటీసులు అందజేత



కావలిలో...

ప్రజాశక్తి-కావలి

ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సి.ఐ.టి.యు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 17వ తేదీన అంగన్‌వాడీ ప్రాజెక్టుల వద్ద జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.రెహనా బేగం పిలుపు నిచ్చారు. అందుకు సంబంధించిన కరపత్రాలను స్థానిక సిఐటియు కార్యాలయంలో శనివారం అంగన్‌వాడీలతో కలిసి విడుదల చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఐ.సి.డి.ఎస్. ఏర్పడి 50యేళ్లు పూర్తయిందని, అప్పటి నుండి అంగన్‌వాడీలు పోరాటాలు చేస్తున్నప్పటికీ, వారి న్యాయమైన సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. జీతాలు తక్కువ.. పని భారం ఎక్కువ.. అని, తక్కువ జీతాలతో పనులు చేస్తూ ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆమె తెలిపారు. సక్రమంగా మెనూ బిల్లులు రావడం లేదని, మెనూ ఛార్జీలు పెంచాలని, ఇంటి బాడుగలు తగ్గించి వేస్తున్నారని పెండింగ్‌లో ఉన్న సెంటర్ల అద్దెలు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రాజెక్టు సమావేశాలు జరిపి ఏ నెలకానెల టి.ఎ.లు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న సూపర్‌వైజర్ పోస్టులు భర్తీ చేయాలని, గ్రాట్యుటీ అమలు చేసి పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. కనీస వేతనం అమలు చేయాలని, ఇంకా తదితర సమస్యలు పరిష్కారం కోసం 17వ తేదీన జరిగే ఆందోళనలో అంగన్‌వాడీ వర్కర్లు ఎక్కువసంఖ్యలో పాల్గొని ధర్నాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం గురించి సిడిపిఒ కార్యాలయంలో ధర్నా నోటీసు కూడా ఇచ్చామన్నారు. సమావేశంలో యూనియన్ గౌరవాధ్యక్షులు పి.పెంచలయ్య, అంగన్‌వాడీ వర్కర్లు కె.సుభాషిణి, కె.విజయలత, జయంతి, ప్రభావతమ్మ, తదితరులు పాల్గొన్నారు.



ఉదయగిరిలో..

ప్రజాశక్తి-ఉదయగిరి : అంగన్‌వాడీలకు వేతనాలు పెంచి గ్రాడ్యుటీ అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ జిఒ ఇవ్వాలని కోరుతూ అంగన్‌వాడీ టీచర్ అండ్ హెల్పర్ అసోసియేషన్ నాయకురాలు రజియా, ప్రమిల, సిఐటియు మండల అధ్యక్షులు గడ్డం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం సిడిపిఒ ఎన్.సునీతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేద గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలకు అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీవర్కర్లు అనేక సేవలు అందిస్తున్నారని తెలిపారు. 2019 నుండి అంగన్‌వాడీలకు వేతనాలు పెరగలేదన్నారు. కావున అంగన్‌వాడీలకు వేతనాల పెంపు తదితర సమస్యల పరిష్కారం కోసం 42రోజుల పాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించామని కానీ సమ్మె ముగింపు సందర్భంగా అంగన్‌వాడీలకు 2024 జూలైలో వేతనాలు పెంచుతామని ఇతర సమస్యలు పరిష్కారం చేస్తానని మాట ఇచ్చారన్నారు. అయినా నేటి వరకు సమస్యలు పరిష్కారం కాలేదని, ఆ కోర్కెలు పరిష్కారం చేయాలని కోరుతూ ఫిబ్రవరి 17వ తేదీ ప్రాజెక్టు ఆఫీసు వద్ద ధర్నా చేస్తున్నామని అందులో భాగంగా వినతి పత్రాన్ని సిడిపిఒకు అందజేశామన్నారు.



ఇందుకూరుపేటలో..

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : అంగన్‌వాడీ వర్కర్లు 17వ తేదీన చేపట్టే సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం సిడిపిఒ రాజ్యలక్ష్మికి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17న ఇందుకూరుపేట ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ లతో ధర్నా నిర్వహిస్తామన్నారు. అంగన్ వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వడంతో పాటు గ్రాడ్యుటీ అమలు చేయాల న్నారు. రాష్ట్రంలో ఉన్న మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న సూపర్ వైజర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాల న్నారు. గత ప్రభుత్వం అంగన్‌వాడీలపై చిన్న చూపు చూడంతో నేలకొరిగిందని గుర్తు చేశారు.



అనంతసాగరంలో..

ప్రజాశక్తి-అనంతసాగరం : అంగన్‌వాడీ వర్కర్లకు, హెల్పర్‌లు గత ప్రభుత్వంలో చేసిన 42 రోజుల సమ్మె కాలంలో ఆ ప్రభుత్వం చేసుకొన్న ఒప్పందాలను జిఒలు ఇచ్చి అమలు చేయాలని, సిఐటియు నాయకులు సిడిపిఒ పద్మావతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి అన్వర్‌బాషా మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 17న సిడిపిఒ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సునీత, నూర్జహాన్, రమదేవి, పెంచలనరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కాంప్లెక్స్ స్థాయి శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-కోవూరు

ప్రతి నెలా మూడవ శనివారం జిల్లా వ్యాప్తంగా ఉన్న 136 కేంద్రాల్లో కాంప్లెక్స్ స్థాయి శిక్షణ తరగతులను క్రమం తప్పకుండా నిర్వహించేలా విద్యాశాఖ కమిషనర్ ఎస్ఇఆర్‌టి డైరెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుం దని డిఇఒ డాక్టర్ బాలాజీరావు అన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో కాంప్లెక్స్ స్థాయి శిక్షణ తరగతులను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 136 కేంద్రాల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు విద్యాశాఖ కమిషనర్, ఎస్ఇఆర్‌టి ఇచ్చిన సూచనల మేరకు సబ్జెక్ట్ వారీగా ఈ శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో ఉపాధ్యాయులకు వచ్చిన నూతన ఐడియాలను ఒకరికొకరు పంచుకునేలా ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. గతంలో ఈ కాంప్లెక్స్ స్థాయి శిక్షణ



తరగతులు, ఒక రోజు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు, మరోరోజు ప్రాథమి ఒకోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు, ఇంకోరోజు ఉ న్నత పాఠశాల ఉపాధ్యాయులకు ఈ శిక్షణ తరగతులు జరుగుతాయన్నారు. తొలిసారిగా ఒక ప్రణాళికాబద్ధంగా ఈ కాంప్లెక్స్ స్థాయి శిక్షణ తరగతులను నిర్వహించేలా ప్రణా ళికలు రూపొందించడం జరిగిందన్నారు. విద్యాశాఖ కమిషనర్, ఎస్ ఈఆర్టీ డైరెక్టర్ సూచనల మేరకు పాఠశాలల్లో డీ గ్రేడ్లో ఉన్న విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిం చేలా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ఈ కారణంగా మంచి ఫలితాలు వచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఉపాధ్యా యులు కూడా ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను పూర్తిస్థాయిలో వాటిని పాఠశాలల్లో అమలు చేసేలా దృష్టి పెట్టాలన్నారు. విద్యా విధానంలో రానున్న రోజుల్లో మరిన్ని నూతన పోకడలకు శ్రీకారం చుట్టేలా ప్రభుత్వం ఉందని, దానికి అనుగుణంగా విద్యాశాఖ కూడా సిద్ధంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన కాంప్లెక్స్ స్థాయి శిక్షణ తరగతుల్లో పాల్గొని ఎంఇఒతోనూ ప్రధానోపాధ్యాయులతోనూ ప్రత్యేకంగా చర్చించారు. కార్యక్రమంలో ఎంఇఒ-2 వై. చెంచులక్ష్మమ్మ, ప్రధానోపా ధ్యాయురాలు ఝాన్సీరాణి, రిసోర్స్ పర్సన్లు ఉన్నారు.

దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఏపీ..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలనే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని సర్వేపల్లి నియోజక వర్గం శాసనసభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమో హన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని న రుకూరు కేంద్రంలో శనివారం జరిగిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వం ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛదివస్ కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ నెల 18న కడప జిల్లా మైదుకూరులో సిఎం చంద్రబాబు ఈ కార్యక్ర మాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. రాష్ట్రం పరిశు భ్రంగా ఉంటే ఎటువంటి రోగాలు, అనారోగ్య పరిస్థితులు దరి చేరవన్నారు. అందుకోసం తడి, పొడి చెత్తను వేరు చేయడం ఎంతో అవసరమని చె ప్పారు. రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ఆధునాతన సాంకేతిక విధానాలను ప్రభుత్వం అవలంభిస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణ ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ ఆశయమన్నారు. ప్రస్తుతం రోడ్లు వెడల్పు చేస్తున్న నేపథ్యంలో కొన్ని వృక్షాలు పోతున్నాయని, అయితే కొత్తగా మొక్కలను నాటి ప ర్యావరణం కాపాడాలని సూచించారు. ఈ మేరకు సర్వే పల్లి నియోజకవర్గంలోని 117 పంచాయతీలలో ఇద్ద రు కార్యకర్తలు రెండేసి మొక్కలను



మాట్లాడుతున్న ఎంఎల్ఏ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

పెంచి వాటిని రక్షించాల్సిన బాధ్యతను తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిశుభ్రతకు కట్టుబడి ఉంటా మని కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు.కార్య క్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి, బొమ్మి సురేంద్ర, మల్లికార్జున ప్రసాద్ చౌదరి (బాబు నాయుడు), మండల కార్యదర్శి ముత్యాలు శ్రీనివాసు లు, కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పైప్ లైన్ పనులు నిలిపివేయాలి



కరపత్రాలు చూపుతున్న దృశ్యం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :భారత్ పెట్రోలియం కంపెనీ ముత్తు కూరు మండలం, కృష్ణపట్నం పోర్టు నుండి హైదరాబాదుకు వేస్తున్న గ్యాస్ పైప్ లైన్ పనులను తక్షణమే నిలుపుదల చేయాలని సిపిఎం, వైసీపీ ప్రతినిధులు డిమాండ్ చేశారు. పైప్ లైన్ నిర్మాణం పనుల వల్ల మండలంలోని పేడూరు గ్రామంలో పచ్చని పైర్లు ధ్వంసం అయ్యాయి. దాంతో 40 రోజులపాటు వాయిదా వేసుకోవాలని, సిపిఎం, వైకాపా నేతలు శనివారం తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు,ఈ సందర్భంగా సిపిఎం నేతలు, మారుబోయిన రాజా మీడియాతో మాట్లాడుతూ, రైతులు తమ పంట చేతికందివచ్చే తరుణంలో భారీ ఎత్తున పెట్రోలియం కంపెనీ గుంటలు తవ్వడంతో పైర్లు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. దాంతో రైతులు తీవ్రంగా నష్టపోతు న్నారని తెలి పారు. అంతేకాకుండా తమ పొలాలను సాగు చేసుకోవడంలో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొ న్నారు. నోటీసులు 2022లో ఇచ్చి,2025 ముంద స్తుగా ఎలాంటి సమాచారం ఇవ్వకుం డా, వరి కోతల సమయంలో రైతులను నష్టపరిచి పనులు మొదలు పెట్టడం ఏంటని వారు ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో కౌలు రైతుల పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని తెలిపారు, ఈ విషయంపై స్థానిక ప్రజా ప్రతినిధులు, కలెక్టర్ జోక్యం చేసుకొని, భారత పెట్రోలియం కార్యకలాపాలను వరి కోతలు పూర్తయ్యే వరకు ఆపాలని విజ్ఞప్తి చేశారు. లేకపోతే ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నేతలు బండి శౌరి, వైకాపా నేతలు తూపిలి ఉదయ్ కుమార్ రెడ్డి, రైతులు ఎలు పాల్గొన్నారు.



అర్హత పత్రాలు చూపుతున్న విద్యార్థులు

జాబ్ మేళాలో 26 మంది ఎంపిక

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని టిఆర్‌ఆర్ అండ్ విఎస్ డిగ్రీ కళాశాలలో శనివారం జరిగిన జాబ్ మేళాలో హీరో మోటార్స్ కార్స్, డైకిన్ సంస్థ నిర్వహించిన ఇంటర్వ్యూలలో 26 మంది ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ బి సుజాత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హీరో మోటార్స్ కార్స్ డైకిన్ సంస్థ విద్యార్థులకు నిర్వహించిన ఇంటర్వ్యూలలో 26 మంది విద్యార్థులు ఎంపికై వారికి నియామక పత్రాలు అందజేశారని ఈ ప్రాంగణ ఎంపిక ద్వారా ఉద్యోగాలు పొందిన వారు దేశ పురోగతి వృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ డాక్టర్ శ్రీరామ్ మూర్తి, ఇతర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న ఎంపిడిఒ శ్రీహరిరెడ్డి

పంచాయతీ ఆదాయాన్ని పెంచుకునేలా దృష్టి

ప్రజాశక్తి-కోవూరు :మండలంలోని ఇనమడుగు పంచాయతీ పరిధిలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ పంచాయతీలోని ఎస్డబ్ల్యుపీసీ షెడ్లో వర్మీకంపోస్ట్ తయారీలో భాగంగా వానపాములు వదిలే కార్యక్రమాన్ని డిఎల్‌పిఒ డాక్టర్ పి.రమణయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు వర్మీ కంపోస్టును తయారు చేసుకుని తద్వారా తమ ఆదాయాన్ని గణనీ యంగా పెంచుకునే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా ప్రతి నెలా మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కేంద్రంలో తయారైన వర్మీకంపోస్ట్ రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్ర మంలో ఎంపీడీఓ శ్రీహరిరెడ్డి, ఇఒపిఆర్‌డి శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ ప్రమీలమ్మ, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, గృహ నిర్మాణ శాఖ ఏఈ మాధవయ్య, తదిత రులు పాల్గొన్నారు.

క్లీన్ అండ్ గ్రీన్‌లో భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి-కోవూరు :కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంగణంలో మూడవ శని వారం నిర్వహించిన క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో కోవూరు తహశీల్దార్ నిర్మలానందబాబా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలోని డిప్యూటీ తహశీల్దార్ నాసర్, మధుసూదన్‌రావు, రవి తదితరులను ప్రత్యేకంగా ఈ కార్యక్రమంలో పాల్గొనేలా దృష్టి సారించారు. ప్రతి నెలా మూడవ శనివారం ఈ క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ తమ కార్యాలయాలను పరిశు భ్రంగా ఉంచేలా చూడాలన్నారు. మన ఇంటిని ఏ విధంగా శుభ్రంగా ఉంచుకుంటామో అదేవిధంగా కార్యాలయాన్ని కూడా ఉంచుకోవా లన్నారు. అనంతరం చెత్తను ట్రాక్టర్లో తరలించేలా చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కిరణ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించాలి

ప్రజాశక్తి-విడవలూరు

మన ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకున్నట్టే పరిసరాల పరిశుభ్రతపై కూడా శ్రద్ధ చూపాలని ఎంపీడీఓ నగేష్ కుమారి శనివారం ఊటుకూరు జెడ్‌పి హైస్కూల్‌లో విద్యార్థులతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ సందర్భంగా నిర్వహించిన భారీ ర్యాలీలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం భారీ మానవ హారంగా ఏర్పడి పరిసరాల పరిశుభ్రతకు సంబంధించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెలా మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై పరిశుభ్రత కోసం పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. దైనందిన జీవితంలో స్వచ్ఛతను ఒక అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. పరిశుభ్రత ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలన్నారు. పరిశుభ్రత అనేది ఒక రోజుతో అయిపోయే కార్యక్రమం కాదని, విద్యార్థినీ విద్యార్థులు ప్రజలందరి భాగస్వామ్యంతోనే స్వచ్ఛ ఆంధ్ర సాకారమవుతోందన్నారు. పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకత తెలియచేస్తూ ఉంచుకునేందుకు ప్రతి నెలలో మూడో శనివారం ప్రత్యేకంగా కొన్ని గంటలు కేటాయిస్తే స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ సాధ్యమవుతుందన్నారు. ప్రజలందరికీ అవగాహన కలిగే విధంగా ఉండాలన్నారు. పరిశుభ్రత ఎక్కడ ఉంటే ఆరోగ్యం అక్కడ ఉంటుంది. ఆరోగ్యం ఉన్న చోట సంతోషం ఉంటుందన్నారు. కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన అభ్యాసన పద్ధతులపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు: ఇంజినీరింగ్ విభాగంలో వస్తున్న నూతన యంత్ర అభ్యాసన పద్ధతులపై విద్యార్థులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని బెంగుళూరు ప్రెసిడెన్సీ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ వి. జోషీ మనోహర్ తెలిపారు. కోవూరు మండలం, గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం మిషన్ లెర్నింగ్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ లెర్నింగ్ అనేది భవిష్యత్తుకు ఎంతో కీలకం అన్నారు. దీని ద్వారా పరిశ్రమలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటాయన్నారు. ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ టి. రవికుమార్, ఐఐసీసీ కోఆర్డినేటర్ సి. శెల్వి ప్రియాంకలు మాట్లాడుతూ ఈ వర్క్ షాప్ ద్వారా విద్యార్థులు, పరిశోధకులు తాము నూతనంగా నేర్చుకోవాల్సిన అంశాలను అర్థం చేసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ప్రయోజకరమైన వర్క్షాప్లను నిర్వహించేలా ప్రణాళికలు రూపొదంఇస్తున్నా మన్నారు. ఈ వర్క్షాప్లో నిర్వహించిన లైవ్ డెమో ప్రాక్టికల్ సెషన్లు విద్యార్థులకు, పరిశోధనకులకు తమ కెరీర్ డెవలప్‌మెంటుకు ఎంతగానో దోహదపడ తాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కె. సందిప్‌కుమార్, అకడమిక్ డీన్ డాక్టర్ టిఎల్ విఎల్ఎన్ కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పరిశ్రమలకు భూములివ్వం

ప్రజాశక్తి- ఉలవపాడు: భారత్ పెట్రోలియం వారు ఏర్పాటు చేయబోతున్న భారీ పరిశ్రమలకు ఎట్టి పరిస్థితులలో భూములు ఇవ్వబోమని మండలంలోని తీర ప్రాంతాలలోని నాలుగు గ్రామాల ప్రజలు కరేడు పంచాయతీలోని అలగాయ పాలెం గ్రామంలో సమావేశంమై ఏకగ్రీవం తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రామాయపట్నం, చాకిచర్ల, కరేడు గ్రామాలకు చెందిన కాపులు పలువురు మాట్లాడారు. తీర ప్రాంతం పచ్చని పంట పొలాలలు, వ్యవసాయ భూములను బలవంతంగా తీసుకోవాలని ప్రయత్నిస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. నాలుగు గ్రామాలు ప్రజలు రాజకీయాలకు అతీతంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని పేర్కొన్నారు. ఈ విషయమై త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. గ్రామ పెద్దలు, కాపులతో కలిసి మరోసారి సమావేశంమై జాయింట్ యాక్షన్ కమిటీని తయారవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 139 బీసీ కులాల చైర్మన్ మిరియం శ్రీనివాసులు, రైతు కూలీ సంఘం నాయకులు నాంచార్లు, మాట్లాడుతూ కార్యక్రమానికి మా మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో రైతులు, ప్రజలు పాల్గొన్నారు.